ప్రివిలేజ్ కమిటీకి ఎమ్మెల్యే విజయకుమార్ ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యలమంచిలి నియోజకవర్గంలోని ప్రభుత్వ బి-ఫారం పట్టా భూములను తాను ఆక్రమించినట్లు ఓ దినపత్రిక అసత్య కథనాలు ప్రచురించిందని ఎమ్మెల్యే ఎస్ విజయకుమార్ సభ దృష్టికి తీసుకొచ్చారు. శాసనసభలో శుక్రవారం ఈ అంశంపై ఉప సభాపతి ద్వారా ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదును అందజేశారు. ఈ అంశంపై విచారణ చేసి తన గౌరవానికి, హక్కులకు భంగం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'అంబటి' సోదరుడు మురళికి నోటీసులివ్వండి

- పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి: వైసిపి నేత అంబటి రాంబాబు సోదరుడు మురళికి బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని జస్టిస్ వెంకట జ్యోతిర్మయి శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. ఈ మేరకు పోలీసులను ఆదేశించారు. పిటిషనర్‌పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు నిరూపణ జరిగితే ఏడేళ్లలోపు శిక్షకు వీలున్నవేనని గుర్తు చేశారు. ఫిర్యాదుదారులకు నోటీసులు జారీ చేశారు. గుంటూరులోని బజరంగ్ జూట్ మిల్ భూములకు సంబంధించి యాజమాన్యం, కార్మికుల మధ్య జరుగుతున్న వివాదంపై తాను దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని, లేకుంటే చంపేస్తామని బెదిరించారని, కులం పేరుతో ధూషించారంటూ కార్మిక నాయకుడు పిల్లి బాబూరావు గతేడాది గుంటూరు నగరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలంటూ అంబటి మురళి పిటిషన్ దాఖలు చేయడంతో హైకోర్టు పై ఆదేశాలు జారీ చేసింది.

రాజధాని అమరావతి పనుల ప్రతిపాదనలపై స్క్రీనింగ్ కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పనుల ప్రతిపాదనలకు సంబంధించి అథారిటీ ముందుంచే ప్రతిపాదనలు పరిశీలించేందుకు కమిషనర్ కన్నబాబు ఆధ్వర్యాన కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకూ అథారిటీ ముందుకు వెళ్లే ప్రతిపాదనలు చాలా వరకూ ఆమోదించిన తరువాత సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, అందువల్ల ముందుగానే కమిటీ నుండి అన్ని విధాలా స్క్రూటినీ చేసి అథారిటీకి పంపాలని నిర్ణయించారు. సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరించే ఈ కమిటీలో న్యాయవిభాగ అదనపు సెక్రటరీ అరవింద్ రమణి, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జంపాని శివయ్య, సలహాదారు లక్ష్మీనాయక్, పట్టణాభివృద్ధిశాఖ ఒఎస్‌డి వెంకట సుబ్బయ్య, పబ్లిక్ హెల్త్ ఇఎన్‌సి ప్రభాకరరావు, సిడిఎంఎ డిడి చిట్టిబాబు, ఎడిసిఎల్ సిఇ ధనుంజయ్య సభ్యులుగా ఉన్నారు.

ఎసిబికి చిక్కిన డిప్యూటీ తహశీల్దార్

ఎసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహశీల్దార్ నాగేంద్ర కుమార్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల ఆర్‌డిఒ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న నాగేంద్రకుమార్ ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఎసిబి డిఎస్‌పి సీతారామారావు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం... చక్రాయపేట మండలంలో భాద్రియ మసీదుకు చెందిన 40 ఎకరాల ఇనామ్ భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని రిజిస్టర్ చేయించుకున్నారు. కుమారకాలువకు చెందిన కరీముల్లా అనే వ్యక్తి మసీదుకు చెందిన భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని పాస్ పుస్తకాలను రద్దుచేయాలని గత ఏడాది కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పాస్ పుస్తకాలను రద్దు చేసి మసీదు పేరు మీద బదలాయించాలంటే రూ.పది వేలు లంచం ఇవ్వాలని డిప్యూటీ తహశీల్దార్ డిమాండ్ చేయడంతో కరీముల్లా ఎసిబిని ఆశ్రయించారు. లంచం తీసుకుంటున్న డిప్యూటీ తహశీల్దార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, ఆయన నుంచి రూ.పది వేల నగదు, ఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎసిబి డిఎస్‌పి తెలిపారు. విచారణ అనంతరం కర్నూలు ఎసిబి కోర్టు ముందు హాజరు పరుస్తామని చెప్పారు.

డ్రగ్స్, గంజాయిని వ్యతిరేకిస్తూ డివైఎఫ్ఐ ర్యాలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

డ్రగ్స్, గంజాయిని వ్యతిరేకిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కంచరపాలెం ఊర్వశి జంక్షన్ నుంచి మెట్టు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి రామన్న మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ జిల్లాలో గంజాయి మాఫియా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్, గంజాయి మాఫియా విచ్చలవిడిగా వ్యాపారం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం, ముఖ్యంగా కొంతమంది పోలీస్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తుండడం తగదన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. వాటి జోలికి వెళ్తే ఆత్మగౌరవం దెబ్బతింటుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడతాయని, అనారోగ్యం పాలవుతారని సూచించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించకుంటే.. డ్రగ్స్, గంజాయి సమస్య పరిష్కారం కాదన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్ రాజు, ఉపాధ్యక్షులు శ్రావణ్, శైలు, జిల్లా నాయకులు ఎర్నికుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయి వ్యతిరేకంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న రామన్న

ప్రముఖులకే 'శ్రీశైల' దర్శనం

- సాధారణ యాత్రికులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైల మల్లన్న దర్శనంలో సాధారణ యాత్రికులకు కష్టాలు తప్పడం లేదు. రాజకీయ నేతల ఒత్తిడితో ఇష్టానుసారంగా దర్శన సిఫార్సు లేఖలు పంపడం, రద్దీ పెరగడంతో సాధారణ యాత్రికులకు దర్శన ఇబ్బందులు తప్పడం లేదు. శివ మాలదారులు మినహా ఎవరికీ స్పర్శ దర్శనానికి అనుమతించకూడదని ఆలయ పాలక మండలి వర్గం నిర్ణయించింది. దీనికి విరుద్ధంగా పలువురు విఐపిలను, నేతల సిఫారసులు ఉన్న వారిని స్పర్శ దర్శనానికి అనుమతిస్తున్నారు. వారి కోసం మాలదారులకు స్పర్శ దర్శనం నిలిపివేయడం కొంత వివాదానికి దారి తీస్తోంది. ప్రోటోకాల్ దర్శనాలకు వచ్చే వారికి ఉదయం 6:30 నుండి 7:30 వరకు, మధ్యాహ్నం 12:30 నుండి ఒంటి గంట వరకు, తిరిగి రాత్రి ఏడు గంటల నుంచి 7:30 వరకు అనుమతిస్తామని అధికారులు ప్రకటించారు. నిర్ణయించిన సమయాలకు మించి విఐపిలకు సమయాన్ని కేటాయిస్తుండంతో సాధారణ యాత్రికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

మంచినీటికీ తిప్పలే

ప్లాస్టిక్ మంచి నీటి బాటిళ్లను శ్రీశైలం క్షేత్రం పరిధిలో నిషేధించడంతో ఇదే అదునుగా భావించిన వ్యాపారులు గాజు సీసాల్లో నీటిని నింపి లీటరు సీసాను రూ.60 నుంచి రూ.70 వరకూ విక్రయిస్తున్నారు. తిరిగి ఆ సీసాలను ఇస్తే లీటరుకు రూ.30 తీసుకుని మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇస్తున్నారు. ఇబ్బందులు పెరగడంతో చివరికి అటవీ శాఖ అధికారుల అనుమతితో ఒక్కో వ్యక్తికి అర లీటరు ప్లాస్టిక్ బాటిల్‌ను అనుమతిస్తున్నారు. కాలకృత్యాలు, స్నానాలు చేయడానికి మొబైల్ మరుగుదొడ్లు, స్నానపు గదులను దేవస్థానం ఉచితంగా ఏర్పాటు చేసింది. వాటి నిర్వహణ పర్యవేక్షించేవారు అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు ఒక్కో యాత్రికుని దగ్గర రూ.15, రూ.20, రూ.30 వరకూ వసూలు చేస్తున్నారు.

బస్సులు రాక అవస్థలు

శ్రీశైలానికి పాదయాత్రగా దాదాపు 42 కిలోమీటర్ల కాలినడకన స్వామివారిని దర్శించుకున్న తర్వాత యాత్రికులు తిరుగు ప్రయాణంలో బస్సులు ఎక్కేందుకు పరుగులు పెట్టాల్సి వస్తోంది. ఉదయం 11 గంటల వరకూ కర్నూలుకు బస్సులు లేకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు.

పోలీస్ శాఖలో హైడ్రామా

- బాధ్యతలు చేపట్టిన గంటల్లోనే ఎసిపి బదిలీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

సిహెచ్.వివేకానంద

ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో హైడ్రామా నెలకొంది. ఒక ఉన్నతాధికారి బదిలీపై వచ్చి, బాధ్యతలు స్వీకరించిన 24 గంటలు కూడా గడవకముందే తిరిగి పాత స్థానానికే వెళ్లిన ఉదంతం తాజాగా చర్చనీయాంశమవుతోంది. శ్రీకాకుళం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న 1991 బ్యాచ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.వివేకానందను బుధవారం విశాఖపట్నం సిటీ హార్బర్ ఎసిపిగా బదిలీ చేస్తూ మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. డిజిపి హరీష్ కుమార్ గుప్తా అధ్యక్షతన జరిగిన పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉత్తర్వుల ప్రకారం వివేకానంద గురువారం బాధ్యతలు చేపట్టారు. అయితే అదే రోజు రాత్రి సీన్ రివర్స్ అయింది. బుధవారం నాటి ఉత్తర్వులను రద్దు చేస్తూ డిజిపి కార్యాలయం మరో కొత్త ఉత్తర్వును విడుదల చేసింది. వివేకానంద తక్షణమే విశాఖ నుంచి రిలీవ్ అయి, తిరిగి శ్రీకాకుళం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఆయన స్థానంలో విశాఖ స్పెషల్ బ్రాంచ్ ఎసిపిగా ఉన్న బి.చిట్టిబాబును హార్బర్ ఎసిపిగా నియమించింది.

ఫారం -ఎ
ప్రజా ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తులకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్ 2016 లోని రెగ్యులేషన్ 6 క్లింద)
మెస్సర్స్ నాటమ్స్ షుగర్ (ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణదాతలకు గమనిక

క్రమ సం.	వివరాలు	వివరాలు
1.	కార్పొరేట్ రుణగ్రహీత పేరు	మెస్సర్స్ నాటమ్స్ షుగర్ (ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ రుణగ్రహీత ఇన్‌కార్పొరేషన్ అయిన తేదీ	03 మార్చి, 2014
3.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ అయిన/నమోదైన అథారిటీ	కంపెనీల చట్టం, 2013, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం. (CIN)/పరిమిత రుణ గుర్తింపు నెం.	U15421TG2014PTC093249
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయము మరియు ప్రధాన కార్యాలయము (ఎదైన ఉంటే) చిరునామా	ఎ) రిజిస్టర్డ్ ఆఫీస్: 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 22, సర్వే నెం. 90/1, క్లాండ్ ఎలిగ్రిత, గ్రీన్ ల్యాండ్ కాలనీ, గచ్చిబౌలి, రంగారెడ్డి, హైదరాబాద్-500032, తెలంగాణ. బి ఫ్యాక్టరీ: 1) యూనిట్ 1: నాటమ్స్ షుగర్ ప్రైవేట్ లిమిటెడ్, కొప్పెడు పోస్ట్, నిండ్రా మండ, చిత్తూరు జిల్లా-517587, ఎ.పి. 2) యూనిట్ 2: మదు నగర్, జహీరాబాద్ మండ, సంగారెడ్డి జిల్లా-502228.
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి దివాలా ప్రారంభ తేదీ	10.02.2026
7.	CIRP యొక్క అంచనా ముగింపు తేదీ	11.08.2026 (12.02.2026 నుండి 180 రోజులు ఉండాలి అంటే మధ్యంతర పరిష్కార నిపుణుడు (IRP) గౌరవనీయులైన NCLT నుండి ఉత్తర్వులు అందుకున్న తేదీ నుండి)
8.	మధ్యంతర పరిష్కార నిపుణులుగా (IRP) వ్యవహరించనున్న దివాల నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	CS Dr. ఆమ్రపాల రావు ఉమ్మెంతల రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-002/N00074/2017-2018/10172
9.	లోక్ష్య పత్ర సమానైన విధముగా మధ్యంతర పరిష్కార నిపుణుల (IRP) చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 113, బ్లాక్-బి, శ్రీ దత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, హైదరాబాద్-500020. ఇ-మెయిల్: rp.ahaladarao@gmail.com
10.	మధ్యంతర పరిష్కార నిపుణులతో (IRP) ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 113, బ్లాక్-బి, శ్రీ దత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, హైదరాబాద్-500020. ఇ-మెయిల్: cirp.natemssugarpvtltd@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు చేయుటకు ఆఖరి తేదీ	26.02.2026
12.	మధ్యంతర పరిష్కార నిపుణుల (IRP) ద్వారా సెక్షన్ 21 సబ్‌సెక్షన్ (6ఎ)లోని క్లాజ్ (బి) క్రింద సేకరించిన క్రెడిటార్ల వర్గీకరణ ఏదైన ఉంటే	వర్తించదు
13.	పరిష్కార నిపుణులుగా (RP) గుర్తించుటకు లక్ష్యే తరగతిలోని క్రెడిటార్ల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వారి పేర్లు (ఒక్కొక్క తరగతికి మూడు పేర్లు)	వర్తించదు
14.	(ఎ) సంబంధిత ఫారములు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరాలు ఇక్కడ ఇంటర్‌నెట్‌లో ఉన్నాయి.	ఎ) https://ibbi.gov.in/home/downloads బి) వర్తించదు

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా గౌరవనీయ జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-2 వారు మెస్సర్స్ నాటమ్స్ షుగర్ (ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ దివాలా తీర్మాన ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించిందని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. 10.02.2026న CP(IB) No. 84/7/HDB/2021న ఉత్తర్వులు జారీ చేసినారు మరియు ఆర్డర్ కాపీని సిద్ధం చేసి 12.02.2026న అందజేశారు.
కావున మెస్సర్స్ నాటమ్స్ షుగర్ (ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్లను కోరడమేమనగా మధ్యంతర పరిష్కార నిపుణుల (IRP) చిరునామా అనగా పైన తెలిపిన ఎంట్రి నెం. 10 లోని చిరునామాకు 26.02.2026న లేదా అలోగా తగిన నిరూపణలతో వారి క్లెయిమ్‌లను దాఖలు చేయమని కోరడమైనది.
ఆర్థిక రుణదాతలను కోరడమేమనగా వారి క్లెయిమ్‌లను తగిన నిరూపణలతో కేవలం ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర రుణదాతలందరు వారి క్లెయిమ్‌లను తగిన సాక్ష్యములతో వ్యక్తిగతముగా లేదా పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా కూడా దాఖలు చేయవచ్చును.
ఎంట్రి నెం. 12లో తెలిపిన విధంగా తరగతికి చెందిన ఆర్థిక రుణదాత, ఫారం సిఎ తరగతి (తరగతిని పేర్కొనండి) యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు ఎంట్రి నెం. 13లో ఎదురుగా తెలిపిన ముగ్గురు దివాలా తీర్మాన నిపుణుల నుండి ఎంచుకున్న అధీకృత ప్రతినిధిని నూమించవలెను.
క్లెయిమ్ యొక్క తప్పుగు లేదా తప్పుదోవ పట్టించే రుజువులను దాఖలు చేస్తే జరిమానాలు విధించబడును.
మధ్యంతర పరిష్కార నిపుణుడి పేరు మరియు సంతకం
సం/- CS Dr. ఆమ్రపాల రావు ఉమ్మెంతల
మధ్యంతర పరిష్కార నిపుణుల (IRP)
మెస్సర్స్ నాటమ్స్ షుగర్ (ప్రైవేట్ లిమిటెడ్
IBBI/IPA-002/IP-N00074/2017-2018/10172
AFA తేదీ: 27.11.2025 నుండి 31.12.2026 వరకు చెల్లుతుంది.
తేదీ మరియుప్రదేశం: 13.02.2026, హైదరాబాద్

AXIS BANK LIMITED
రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రూల్ (3)లో).

మీ అభ్యర్థన మేరకు, క్రింద పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకుకు అనుకూలంగా భద్రతా వడ్డీని సృష్టించే వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయం ద్వారా కాలానుగుణంగా వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేశారు. బ్యాంకుకు అనుకూలంగా భద్రతా వడ్డీని సృష్టించే బైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా మీరు తనఖా పెట్టిన ఆస్తి (లు) వివరాలను ఇక్కడ పేర్కొనబడింది. మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించారు. బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాన్ని చెల్లించమని కోరుతూ రిజిస్టర్ పోస్ట్ పంపిన డిమాండ్ నోటీసులను పోస్టల్ విభాగం తిరిగి ఇచ్చినందున, ఈ నోటీసు జారీ చేయబడింది.

క్ర. సం.	దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు, హామీదారుల పేరు/ఖాతా.నం	బాకీ రూ.లలో
1	1. శ్రీ బాలిసెట్టి నాగరాజు, తండ్రి. బాలిశెట్టి వెంకట సుబ్బయ్య, డోర్ నెం.3/1652-1, సియోన్ పురం, కడప, ఆంధ్రప్రదేశ్ - 516001 ఇక్కడ కూడా, శ్రీ బాలిసెట్టి నాగరాజు (ప్రాజెక్ట్ లీడ్ - బిఐడిబ్ల్యూ), C/O ఎమ్‌పిహెచ్‌పిఎన్‌ఎస్ లిమిటెడ్, బాగ్మనే వరల్డ్ టెక్నాలజీ సెంటర్, దొడ్డనఖుండి గ్రామం, మహదేవపురం, మారతల్లి రింగ్ రోడ్డు, బెంగళూరు, కర్నాటక - 560048. 2. శ్రీమతి. బాలిసెట్టి సిరిషా, భర్త.బాలిసెట్టి నాగరాజు, డోర్ నం.నెం.3/1652-1, సియోన్ పురం, కడప, ఆంధ్రప్రదేశ్ - 516001 లోన్ అకౌంట్ నం. PHR024409206000 డిమాండ్ ప్రకటన తేదీ:-09-01-2026 ఎన్‌పిఎ తేదీ: 08-01-2026	రూ.59,93,162.63/- (యాభై తొమ్మిది లక్షల తొంభై మూడు వేల నూట అరవై రెండు రూపాయలు మరియు అరవై మూడు పైసలు మాత్రమే) 09-01-2026 నాటికి కలిపి ఒప్పందంపై వర్తించని వడ్డీతో వడ్డీ రేటు,

సమానమైన తనఖా ఇందించిన ఆస్తులు:- రెసిడెన్షియల్ భవనం యొక్క ఆ భాగం మరియు పార్శిల్ డోర్ నం.36/323-26-1-12 ఫ్లాట్ నెం.14 భాగం (ఉత్తర భాగం)లో నిర్మించబడింది ఎస్‌వి.నం.డోర్ నం.641, విస్తీర్ణత 179.70 చ.గ.బు., దిన్న చౌక్‌లో కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిమితులు, సబ్-రిజిస్ట్రేషన్ మరియు జిల్లా రిజిస్ట్రేషన్, కడప వద్ద వుంది. కింది సరిహద్దులలో ఉంది: తూర్పు: రోడ్డు దక్షిణం: ఫ్లాట్ నెం.14లో మిగిలా సైట్ పడమర: ఎస్.పెద్ద సుబ్బారెడ్డికి చెందిన ఎస్‌వి.నెం.డి.నెం.640లోని స్థలం ఇతరులకు అమ్మబడింది ఉత్తరం: ఇతరుల ఇల్లు

పైన పేర్కొన్న వస్తువులు మీరు చెల్లించాల్సిన మొత్తాన్ని భవిష్యత్తులో వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులతో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఈ నోటీసు ప్రకారం పైన పేర్కొన్న ఖర్చులు. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు పేర్కొన్న చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల కింద వివరించిన అన్ని లేదా ఏదైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. ఈ నోటీసు ఏదైనా ఇతర చట్టంలోని నిబంధనల ప్రకారం అవసరమని భావించే ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించే బ్యాంకు హక్కులకు ఎటువంటి భంగం కలిగించదు.

తేది : 14.02.2026 ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

DCB BANK
నమోదిత కార్యాలయం : 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్, ముంబై-400 013

బహిరంగ ప్రకటన
అభరణాల వేలం కమ్ ఆహ్వాన నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి ఆభరణాలు ఎదురుగా వారిచే పొందిన రుణసౌకర్యాలు మొత్తం బకాయిలు చెల్లించుటకు నోటీసులు జారీచేయబడినాయి. దీని ప్రకారం, బ్యాంక్ శాఖలలో 15.03.2026 మరియు 16.03.2026న మ.12:00 నుండి సా.04:00 వరకు పట్టికలో పేర్కొన్న శాఖలు/ప్రదేశాలలో నిర్వహించబడే మొదటి వేలం గురించి బహిరంగ నోటీసు ఇస్తుంది. వేలం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులతో సహా మరిన్ని వివరాల కోసం భావి బిడ్డర్లు సంబంధిత బ్యాంకు శాఖను సంప్రదించాలని సూచించారు. రుణగ్రహీతలు మరియు బిడ్డరుదారులు శాఖ చిరునామాలు/వేలం వేదిక కోసం మా వెబ్‌సైట్ www.dcb.bank.in ని చూడవచ్చు.

క్ర.సం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ప్రదేశం
1	103778694	గుల్లపుడి ఆదిత్య	ఏలూరు-ఏలూరు
2	105395519	భూపతి శ్రీకాంత్	పేరూరు-పేరూరు
3	105674764	వేములమంద రాధా వెంకట్	పైడిపర్రు-పైడిపర్రు
4	106068973	గార ఆనందరావు	విశాఖపట్నం- విశాఖపట్నం
5	106905049	అమూరి తేజ్ పెర్రి	కర్నూలు-కర్నూలు
6	106905050	అకునూరి వికాస్	కర్నూలు-కర్నూలు
7	107393732	హరిప్రసాద్ గొల్లపల్లి	విజయనగరం-విజయనగరం
8	108829018	కట్టా నరేష్‌బాబు	కైకలూరు-కైకలూరు
9	108848258	బంగారు వినోద్ బాబు	ఏలూరు-ఏలూరు
10	105394448	రెడ్డి నీలాంబరి	ఏలూరు-ఏలూరు
11	106916484	దూదేకుల నబీ రసూల్	కర్నూలు-కర్నూలు
12	106977853	కేత సన్యాసిరావు	అనకాపల్లి-విశాఖపట్నం
13	107767592	విద్యుపు ప్రభాష్ యాదవ్	అనకాపల్లి-విశాఖపట్నం
14	107855153	సింగంపల్లి భారతి	అనకాపల్లి-విశాఖపట్నం
15	108169420	అప్పెపు వాణి	అరసవల్లి-శ్రీకాకుళం

ఈ ప్రచురణ ద్వారా, సంబంధిత రుణగ్రహీత (లు)/తనఖాదారు (లు) లేదా వారి చట్టపరమైన వారసునికి (లు) దీని ద్వారా తుది నోటీసు ఇవ్వబడుతుంది మరియు బ్యాంక్ రీజనల్ లేసిన సౌకర్యాలలో మొత్తం బకాయిలను క్లియర్ చేయడానికి విపరి అవకాశం ఇవ్వబడుతుంది, నిర్ణీత వేలం తేదికి ముందు అన్నీ వడ్డీ మరియు ఛార్జీలతో, అది విఫలమైతే, ఈ బహిరంగ నోటీసుకు అనుగుణంగా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు వేలం చేయబడతాయి. ఏదైనా వేలం విఫలమైన సందర్భంలో, సంబంధిత రుణగ్రహీత (లు) కు ముందస్తు నోటీసు/సమాచారం లేకుండా ఏ ఇతర వేలం ద్వారా మరియు/లేదా వేలం వేదికను మార్చడం ద్వారా తదుపరి తేదీ(లు) లో అటువంటి బంగారు ఆభరణాలను వేలం చేయడానికి మరియు విక్రయించడానికి బ్యాంకు తన హక్కును కలిగి ఉంటుంది. వేలంలో పాల్గొనడం మరియు వేలాన్ని బంగీకరించడం డిసిబి బ్యాంక్ లిమిటెడ్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది. ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా (లను) తొలగించడానికి/వేలం తేదీ (లను) మార్చడానికి డిసిబి బ్యాంక్ లిమిటెడ్‌కు అధికారం ఉంది.
దయచేసి గమనించవలసింది ఏమనగా వేలం "ఆధారం ఎక్కడ ఉంది అక్కడే", "ఆధారం ఉన్నది ఉన్నట్లుగా", "ఆధారం ఏమైనా ఉంది" మరియు "ఆధారం లేకుండా" జరుగుతుంది మరియు ఆభరణాలకు సంబంధించిన ఏదైనా క్లెయిమ్లు, వివాదాలు, అభ్యంతరాలు లేదా దాని వేలానికి డిసిబి బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు మరియు పూచి ఉండదు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేది : 14.02.2026 డిసిబి బ్యాంక్ లిమిటెడ్

BGR ENERGY
BGR ENERGY SYSTEMS LIMITED
E-4, Pannaamgadu Industrial Estate, Ramapuram Post, Tada Mandalam, Tirupathi District, Andhra Pradesh
Pin Code 524401. Phone: 91 44 27948249. Corporate Identity Number: L40106AP1985PLC005318
Email: compliance@bgrenergy.com Website: www.bgrcorp.com

31 డిసెంబరు, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్ చేయని స్టాండలోన్ అండ్ కన్సోలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షలలో)

క్ర సం.	వివరాలు	స్టాండలోన్						కన్సోలిడేటెడ్					